చెన్నారావుపేట: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, నెక్కొండ: అంబేద్కర్ కూడలిలో ధర్నా చేస్తున్న సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సూరయ్య, నాయకులు, నల్లబెల్లి: హైవేపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, ఖానాపురం: మండలకేంద్రంలో ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ నాయకులు

'రైతు భరోసా' ఇవ్వాల్సిందే..

- సర్కారు తీరుపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసనలు
- హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం
- రైతు ఆగ్రహానికి గురికాక తప్పదు
- అన్నదాతలను వదిలేసి సినీ పరిశ్రమపై మాటలా..?
- రైతుల గురించి ఆలోచన చేయాలి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్

గత అసెంబ్లీ ఎన్నికల సయమంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా ఏడాదికి రెండుసార్లు రైతు భరోసా పథకం ద్వారా రూ. 15 వేలను ప్రతి రైతుకు అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వానకాలం రైతు భరోసాకు రాంరాం పలికిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం జిల్లా నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలతో దద్దరిల్లింది. బీఆర్ఎస్ శ్రేణులు రైతులతో కలిసి ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు.

వర్ధన్నపేటలో రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖిలావరంగల్, అక్టోబర్ 20: ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రైతులు త్వరలోనే బొంద పెడుతారని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఖిలావరంగల్ పడమర కోట లోని అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. రైతు రుణమాఫీ, పంటలకు కనీస మద్దతు ధర అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నన్నపునేని విమర్శించారు. కేసీఆర్ సర్కార్ హయాంలో ఎకరానికి రూ. 10 వేలు పంట పెట్టుబడి సాయం అందిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా పథకం ద్వారా రూ. 15 వేలు ఇస్తామని ముఖం చాటేసిందని విమర్శించారు. రైతుల గోస పట్టించుకోకుండా మంత్రి సురేఖ సినీపరిశ్రమపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ టీ రమేశ్‌బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, సంగరబోయిన ఉమేశ్, పోలెపాక రాజు, దిండిగాల సోమేశ్వర్, వేల్పుగొండ యాకయ్య, ఎండీ అంకూస్, మేకల ఎల్లయ్య, బొజ్జ రాజ్‌కుమార్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు తగులుద్ది..

చెన్నారావుపేట: వానకాలం రైతు భరోసాకు రాంరాం పలికిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుద్దని మాజీ జడ్పీటీసీ పత్తినాయక్ అన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల ప్రకటనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కంది కృష్ణ చైతన్యరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, బాల్నె వెంకన్న, తూటి శ్రీనివాస్, మురహరి రవి, బోడ బద్దూనాయక్, అనుముల కుమారస్వామి, అమ్మ రాజేశ్, మల్లయ్య, హంస విజయరామరాజు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

నెక్కొండ: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు నెక్కొండలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్‌నాయక్, మాజీ జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, నాయకులు మాదాసు రవి, కర్నూరపు శ్రీనివాస్, మహ్మద్ ఖలీల్, గాదె భద్రయ్య, ఆలకుంట సురేందర్, తోట సాంబయ్య, దేవనబోయిన వీరభద్రయ్య, తడుగుల జనార్దన్, చీకటి శ్రీనివాస్, బొడ్డుపెల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్ పాల్గొన్నారు.

పెట్టుబడి ఇవ్వకుంటే రణమే..

నల్లబెల్లి: రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకుంటే రణమేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి హెచ్చరించారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ నేతృత్వంలో 365 జాతీయ రహదారిపై రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. గత ఎన్నికల్లో 420 వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమల్లో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారంలో కొనసాగే హక్కులేదు

ఖానాపురం: రైతు భరోసాపై మాటమార్చిన కాంగ్రెస్‌కు అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య అన్నారు. వానకాలం పంటకు రైతు భరోసా ఇవ్వలేమని ప్రభుత్వం చేసిన ప్రకటనకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపు మేరకు మండలకేంద్రంలోని రెండో బస్టాండ్ సెంటర్‌లో జాతీయ రహదారిపై ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు.

కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్‌గౌడ్, జాటోత్ బాలునాయక్, మాజీ సర్పంచ్‌లు ప్రవీణ్‌కుమార్, బూస అశోక్, వెంకన్న, సుమన్, జాటోత్ అశోక్, ఎంపీటీసీలు షేక్ సుభాన్‌బీ, మౌలా నా, కవిత రామస్వామి, బోడ పూలు, భారతి, సొసైటీ వైస్ చైర్మన్ వేణుకృష్ణ, డైరెక్టర్ అశోక్, బందారపు శ్రీను, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ అజహర్, అల్లావొద్దీన్, నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్

వర్ధన్నపేట: ఎకరాకు రూ. 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మార్గం భిక్షపతి, గుజ్జ గోపాల్‌రావు, గుజ్జ సంపత్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రైతు సమస్యలపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తూళ్ల కుమారస్వామి, చొప్పరి సోమయ్య, సిలువేర కుమారస్వామి, కొండేటి శ్రీనివాస్, ఎండీ రహీం, వేణుగోపాల్, రవి, మహేశ్, కుమారస్వామి, రాజమణి, ఉమ పాల్గొన్నారు.

నర్సంపేటరూరల్: తెలంగాణతల్లి విగ్రహం వద్ద రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రైతు భరోసా ఎగవేతపై భగ్గుమన్న బీఆర్ఎస్

నర్సంపేటరూరల్: రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పై భగ్గుమన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, తెలంగాణతల్లి విగ్రహం వద్ద ధర్నా, రాస్తారోకో చేపట్టారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వానకాలం రైతు భరోసాను ఎగగొట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడమేనన్నారు. బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, పట్టణ కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మ-ప్రసాద్, గందె రజిత-చంద్రమౌళి, మార్కెట్ మాజీ డైరెక్టర్ పెరుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, పుట్టపాక కుమారస్వామి, మేడిద శ్రీనివాస్, రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, సుదర్శన్, బీరం నాగిరెడ్డి, వేణు, రఘు, సాంబయ్య, అనిల్, సంతోష్, రాజేందర్, వీరన్న, స్వామి, రాజు, సురేశ్, సాలయ్య, లక్ష్మీనారాయణ, ప్రసాద్, బాబు పాల్గొన్నారు. అలాగే, మహేశ్వరంలో నిర్వహించిన ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు ఈర్ల నర్సింహరాములు, మోతె పద్మనాభరెడ్డి, కోమండ్ల గోపాల్‌రెడ్డి, మోటూరి రవి, తాళ్లపల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, అల్లి రవి, మంచిక రాజుగౌడ్, బండారి మల్లయ్య, వల్లాల కరుణాకర్‌గౌడ్, సంకటి గణపతిరెడ్డి, చేరాల గోవర్ధన్, నర్సింగం, రమేశ్, రాజు, సంపత్, దేవేందర్, సురేశ్, వెంకన్న, తిరుపతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

పర్వతగిరి: మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. రైతు భరోసా ఇచ్చే వరకూ కాంగ్రెస్‌ను వదిలిపెట్టేదే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కల్లెడ పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ బోయినపెల్లి యుగేంధర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు చింతపట్ల సోమేశ్వర్‌రావు, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, కర్నిళ్ల మోహన్‌రావు, మహిళా అధ్యక్షురాలు బరిగెల విజయ, మాజీ సర్పంచ్‌లు అమడగాని రాజు, ఏర్పుల శ్రీనివాస్, బానోత్ వెంకన్న, బండి సంతోష్‌గౌడ్, ఈర్యానాయక్, వెంకటేశ్వర్లు, రాజు, గంధం బాలరాజు, మాధవరావు, సంపత్‌రావు, మాసాని వెంకట్, వంశీరావు, గడ్డి యాకయ్య, లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్‌లు ధర్నోజు దేవేందర్, సూర అశోక్, రైతు విభాగం అధ్యక్షులు బాల్య వెంకట్రాజం, భూక్యా వీరన్న, మేరుగు వెంకన్న, చిరుత విజయ్, రామలింగం, దొమ్మటి రాజు, దండు అశోక్, రాపాక ప్రభాకర్, రాజశేఖర్, శ్రీకాంత్, అజయ్, రైతులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' విడుదల చేయాలి

దుగ్గొండి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతు భరోసా పథకానికి నిధులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గిర్నిబావి సెంటర్‌లో రూణమాఫీ, రైతు భరోసా కార్యక్రమాన్ని తక్షణమే రైతాంగానికి అందిచాలాని ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,క్లస్టర్ ఇంచార్జిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: గిర్నిబావిలో ధర్నా చేస్తున్న నాయకులు

నర్సంపేటరూరల్: మహేశ్వరం శివారు నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై, పర్వతగిరి: ధర్నా రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ భాంజీపేట అధ్యక్షుడి సస్పెన్షన్

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: కాంగ్రెస్ భాంజీపేట గ్రామ అధ్యక్షుడు గ్యారంపల్లి రాజేశ్వర్‌రావును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్ ఆదివారం తెలిపారు. కొంతకాలంగా ఆయన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. దీంతో రాజేశ్వర్‌రావును పార్టీ నుంచి బహిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇకనుంచి అతడికి కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

NOTICE

On request of my client Kavati Venkateshwarlu, S/o. Komuraiah, R/o. H.No. 18-7-302, Laxmi Nagar, Kareemabad, Khila Warangal, Warangal it is hereby informed to the general public that my client on 16-10-2024 at about 6.45 PM while he was travelling from his house to under bridge has lost a cover containing the document No's 7293/2017 registered at S.R.O. Warangal Fort in respect of All the Open plot Nos. 16, 17, 18 & 19 totally admeasuring 904.00 Sq. Yards covered by survey Nos. 445/?/3, 445/B/2, 445/C/1 of Mamnoor Village, Khila (Fort) Warangal Mandal Warangal City & District in perukawada, when my client reached Meeseva centre at Perukawada, he had observed that the documents are lost. If anybody finds the original documents, they may handover the same to below mentioned address. If anybody misuses the aforesaid original document, the same shall be void and shall be liable to be prosecuted as per law.

Sd/- **PADMA ARAVIND** Advocate,
H.No: 8-11-180, P.N.B Lane,
J.P.N Road, WARANGAL.

సవాల్‌కు సిద్ధం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు

పర్వతగిరి, అక్టోబర్ 20: బీఆర్ఎస్ హయాంలో మండలంలోని రైతులకు చేసిన పంట రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా, పంట నష్టపరిహారం, అందించిన సాగునీరుపై సోమవారం ఉదయం పర్వతగిరి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు కాంగ్రెస్ సవాల్‌ను స్వీకరించారు. ఆదివారం పర్వతగిరిలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను ఆయన తిప్పి కొట్టారు. బీఆర్ఎస్ పాలనలో మండలంలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అర్థం లేని ఆరోపణలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. పర్వతగిరి పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల సవాల్‌ను తమ పార్టీ స్వీకరించి సోమవారం బహిరంగ చర్చకు సిద్ధమైనట్లు చెప్పారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని సాక్షాలతో సహా నిరూపిస్తామని తేల్చి చెప్పారు.

ఇసుక ట్రాక్టర్లతో ఇక్కట్లు

కొత్తవాడ 80 ఫీట్ల రోడ్డులో తప్పని తిప్పలు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 20: వరంగల్ కొత్తవాడ 80 ఫీట్ల రోడ్డు మార్గంలో ఇసుక ట్రాక్టర్లను విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తుండడంతో వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. దేశాయిపేట మెయిన్ రోడ్డు నుంచి ఆటోనగర్ మార్గంలో నిత్యం పలు ఇసుక ట్రాక్టర్లను ఇష్టానుసారంగా నిలిపివేస్తున్నారు. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నది. అలాగే, రోడ్డు వెంట ఉన్న దుకాణాదారులకు సైతం ఇక్కట్లు తప్పడం లేదు. దేశాయిపేట మెయిన్ రోడ్డులో ఉన్న ఇసుక అడ్డాల వల్ల ట్రాక్టర్లు, ఇతర వాహనాల పార్కింగ్ పెరిగిపోతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శనివారం దేశాయిపేట రోడ్డుపై ఇసుక ట్రాక్టర్ అదపు తప్పి రోడ్డు పక్కన దిగబడింది. దీంతో గంటల తరబడి రాకపోకలు స్తంభించాయి. ఈ మార్గంలో అడ్డా కూలీల సందడి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. అలాగే, కొంతమంది ఇసుక అడ్డాలను అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కార్పొరేషన్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

80 ఫీట్ల రోడ్డులో పార్కింగ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు, (ఇన్‌సెట్‌లో) రోడ్డుపై దిగబడిన ట్రాక్టర్

'విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మిద్దాం'

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సంఘం అధ్యక్షుడు వేణు పిలుపునిచ్చారు. తొలుత నర్సంపేట బస్టాండ్ సెంటర్ నుంచి అంగడి సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు వందలాది మంది అరుణోదయ కళాకారులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వేణు మాట్లాడుతూ దేశంలో హిందూ, బ్రాహ్మణీయ, ఫాసిస్టు, భూస్వామ్య సంస్కృతి పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి జాలన్న, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జగదీశ్, ఐలయ్య, రాజేందర్, అనురాధ, శ్రీశైలం, మహ్మద్ అలీ, కోటేశ్వర్‌రావు, ప్రణయ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు వేణు

వీవర్స్ కాలనీలో తాగునీటికి కటకట

పోచమ్మమైదాన్, అక్టోబర్ 20: వరంగల్ 13వ డివిజన్ వీవర్స్‌కాలనీలో నల్లాల ద్వారా చుక్క నీరు రావడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజుల నుంచి వీవర్స్‌కాలనీ రోడ్డు నంబర్ వన్, కట్ట సమీపంలో కాలనీవాసులు నల్లా నీటికి నోచుకోవడం లేదని వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా తాగునీటి సమస్య పరిష్కారం కావడం లేదని చెబుతున్నారు. ఈ ఏరియాకు పైపులైన్ ఉన్నప్పటికీ సరఫరా చేయడం లేదంటున్నారు. గతంలో ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేశారని, ఇప్పుడు అది కూడా లేదని వాపోతున్నారు. డివిజన్‌కు సంబంధించిన వాట్సాప్ గ్రూపులో దాదాపు నెల రోజుల నుంచి నల్లాల ద్వారా సరిగా నీళ్లు రావడం లేదని మెసేజ్ పెడుతున్నా ఎవరూ స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుని తమ కాలనీకి తాగునీరు అందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ చైర్మన్‌గా మోహన్‌దాస్

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ చైర్మన్‌గా నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్ బాధ్యతలు స్వీకరించారు. 10వ తెలంగాణ రాష్ట్ర ఏఎస్ఐ కాన్ఫరెన్స్ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో 2024-25 సంవత్సరానికి తెలంగాణ చాప్టర్ ఆఫ్ ఇండియా, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ చైర్మన్‌గా మోహన్‌దాస్ బాధ్యతలు చేపట్టారు. మోహన్‌దాస్ సంవత్సరంపాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జనరల్ సర్జన్స్, అసోసియేషన్, అకాడమిక్, వర్క్‌షాప్స్ కార్యకలాపాలకు ఇన్‌చార్జిగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మోహన్‌దాస్‌ను సన్మానించారు.

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మోహన్‌దాస్

'కొమ్మాల అంగడి నిధులు దుర్వినియోగం కాలేదు'

గీసుగొండ, అక్టోబర్ 20: కొమ్మాల అంగడి నిధులు దుర్వినియోగం కాలేదని గ్రామస్తులు రవీందర్‌రెడ్డి, కొండం కుమారస్వామి, బాబురెడ్డి, తిరుపతిరెడ్డి, నాగయ్య, వీరాటి రవీందర్‌రెడ్డి, ప్రభాకర్, బోగి శ్రీను, జక్కుల సరితా వెంకటనారాయణ, చంద్రారెడ్డి ఆదివారం తెలిపారు. గత ఏడాది గ్రామస్తుల కోరిక మేరకు పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ. 10 లక్షలు కేటాయించారన్నారు. అందులో రూ. 7 లక్షలను కాంట్రాక్టర్ ఆలయానికి ఇచ్చారన్నారు. మిగతా రూ. 3 లక్షలు కాంట్రాక్టర్ వద్ద ఉన్నట్లు చెప్పారు. డబ్బులు ఇచ్చేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

పేకాట స్థావరంపై దాడి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: పేకాట స్థావరంపై ఆదివారం నర్సంపేట పోలీసులు మెరుపు దాడి చేశారు. నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి కథనం ప్రకారం.. సర్వాపురంలోని ఓ ఇంట్లో పది మంది పేకాడుతున్నట్లు పక్కా సమాచారం అందింది. ఈ మేరకు టౌన్ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. పేకాడుతున్న పది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 33,360 నగదు, 9 సెల్‌ఫోన్లు, ప్లేకార్డ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. దాడుల్లో ఎస్సైలు అరుణ్‌కుమార్, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీఎంలో మందుల నిల్వల తనిఖీ

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 20: ఎంజీఎం దవాఖానలో మందుల నిల్వలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ పరిపాలనా విభాగం జాయింట్ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఉస్మానియా ఆస్పత్రి వైద్యుడు అహ్మద్, వరంగల్, హనుమకొండ డీఎంహెచ్‌వోలు ఆదివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న నిల్వలతోపాటు అవసరమైన మందుల కొనుగోళ్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే, ఈ-ఔషధి యాప్ ద్వారా నమోదు తదితర అంశాలపై తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.

మందు నిల్వలను పరిశీలిస్తున్న ప్రేమ్‌కుమార్

శివనగర్ ఇసుక అడ్డ సమీపంలో రోడ్డుపై పారుతున్న తాగునీరు

శివనగర్‌లో తాగునీరు వృథా

ఖిలావరంగల్, అక్టోబర్ 20: శివనగర్ ఇసుక అడ్డా ఖమ్మం రహదారిపై పైపులైన్ లీకై తాగునీరు వృథాగా పోతున్నది. ఆదివారం ప్రధాన రహదారిపై కిలో మీటరు మేర తాగునీరు ప్రవహించింది. దీంతో స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో మరమ్మతులు చేపట్టారు. శివనగర్‌లో నిత్యం ఎక్కడో ఒకచోట పైపులు లీకై తాగునీరు వృథాగా పోతున్నదని స్థానికులు తెలిపారు.

ఫంగస్ సోకిన బ్రెడ్‌ల విక్రయం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: పట్టణంలోని ఓ బేకరీలో ఫంగస్ సోకిన బ్రెడ్‌లు విక్రయిస్తున్నారు. నర్సంపేట పట్టణం వల్లభనగర్‌కు చెందిన పలువురు మల్లంపల్లిరోడ్‌లోని వెంకటేశ్వర బేకరీలో ఆదివారం బ్రెడ్‌లు కొనుగోలు చేశారు. వాటికి ఫంగస్ సోకడంతో కంగుతిన్నారు. వెంటనే షాపు యజమానితో వాగ్వాదానికి దిగారు. వెంటనే అధికారులు స్పందించి బేకరీ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ దుర్గం రవి

గిర్మాజీపేట, అక్టోబర్ 20: ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నుంచి వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ దుర్గం రవిని నిలపాలని రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఆదివారం ఏకగ్రీవంగా తీర్మానించింది. దుర్గం రవికి వరంగల్, హనుమకొండ జిల్లాల ఉపాధ్యాయ సంఘం పూర్తి మద్దతు ప్రకటించాయి.

సీఐని కలిసిన ఉత్సవ కమిటీ

ఖిలావరంగల్, అక్టోబర్ 20: ఉర్సుగుట్ట రంగలీలా మైదానంలో జరిగే నరకాసుర వధ ఉత్సవాలకు పోలీసు బందోబస్తు కల్పించాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. ఆదివారం మిల్స్‌కాలనీ సీఐ జే వెంకటరత్నంను కలిసి వినతిపత్రం